వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 26 ఆగస్టు 2023

మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన వాసవిమాత

వేంపల్లె, ఆగస్టు 24, ప్రభాతవార్త :

వేంపల్లెలో శ్రావణమాసం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ నేతృత్వంలో ఉదయాన్నే మూలవిరాట్ వాసవిమాతకు అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర ఆధ్వర్యంలో మహిళా మండలి సభ్యులు అమ్మవారికి 216 పట్టుచీరలతో మహాలక్ష్మి అలంకారం చేశారు. సాయంత్రం వాసవిమాత ఉత్సవ విగ్రహాన్ని ప్రాకారోత్సవం చేశారు. మహిళా మండలి అధ్యక్షురాలు బాగేశ్వరమ్మ మాట్లాడుతూ వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మిదేవిని కొలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, పచ్చిపులుసు ప్రవీణ, కాంభోజి నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వయసుల వారిని అలరించే సౌత్ ఇండియా షాపింగ్ మాల్

ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసి ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి హీరోయిన్ పూజ హెగ్డె సందడి



సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభిస్తున్న హీరోయిన్ పూజా హెగ్డే

ఎర్ర బంగారం విక్రయానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

615 మెట్రిక్ టన్నుల వేలానికి గ్లోబల్ టెండర్లు

200 కోట్ల ఆదాయంపై జగన్ సర్కార్ గురి

రాజంపేట అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ఎర్రచందనం విక్రయం ద్వారా వందల కోట్ల ఆదాయంపై దృష్టి సారించింది. గత యేడాది 16వ విడత ఎర్రచందనం దుంగల విక్రయం చేపట్టింది. ఈ యేడాది 17వ విడత ఎర్రచందనం దుంగలు విక్రయించేందుకు ఎపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గ్లోబెల్ టెండర్లను ఆహ్వానించింది. సెప్టెంబరు 1 నుంచి 8 వరకు ఎర్రచందనం దుంగలు విక్రయించేందుకు ఎపిఎఫ్‌డిసి వైస్ ఛైర్మన్ డికె సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణ చేస్తుండగా స్వాధీనం చేసుకుని వాటిని గ్రేడింగ్ చేసి విక్రయానికి సిద్ధం చేశారు. 615.833 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను అంతర్జాతీయ కాంపిటీటివ్ బిడ్డింగ్ ద్వారా ఈ-టెండర్ కం ఈ వేలం పద్ధతిలో 1వ తేదీన ఫస్ట్ సిద్ధం చేసిన దుంగలను వేలం వేస్తారు. అనంతరం మరికొన్ని ఎర్రచందనం దుంగలను రెండోసారి సెప్టెంబరు 8న వేలం వేస్తారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి ఎర్రచందనం దుంగల విక్రయం అనంతరం ఎగుమతి చేసేందుకు అవసరమైన అనుమతులు కూడా తీసుకొంది. రాష్ట్రంలో రాజంపేట, తిరుపతి, పీలేరు, బాకరాపేటలలో ఎర్రచందనం గోడౌన్‌లు ఉన్నాయి. ఈ గోదాముల్లో ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగలకు అంతర్జాతీయ మార్కెట్‌లో కోట్ల రూపాయలు పలుకుతోంది. ఆ తర్వాత బిసి గ్రేడ్‌లుగా కూడా ఇప్పటికే అధికారులు విక్రయానికి సిద్ధం చేశారు. రాష్ట్ర ఖజానాకు ఎర్రచందనం దుంగల వేలం ద్వారా ఎన్ని వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుందో సెప్టెంబరు 10 నాటికి స్పష్టం కానుంది.

ఎర్రచందనం గోడౌన్‌లో వేలానికి సిద్ధంగా ఉన్న ఎర్రచందనం దుంగలు

ప్రకృతి సెద్యం ఉద్యోగుల ఆకలి కేకలు

7 నెలలుగా జీతాలకు నోచుకొని చిరుద్యోగులు

రాయచోటి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ప్రకృతి సాగులో దేశంలోనే మిన్నగా పలు విధానాలు అవలంబిస్తూ మన రాష్ట్రం మార్గదర్శకంగా నిలుస్తుంది క్రమేపి సాగు విస్తీర్ణం పెరుగుతుంది నీతి అయోగ్ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రసంగం ఇది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి పకృతి సేద్యం అభివృద్ధి కోసం పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలలకు ఒకసారి కూడా జీతాలు ఇవ్వడం లేదు అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు ఏ జిల్లాలో చూసినా వందల మంది ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న ఉద్యోగులు సకాలంలో జీతాలందక ఆకలితో అప్పులు చేసుకుంటూ సంసారాలు నెట్టుకొస్తున్నారు వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ నుంచి ప్రకృతి సాగు ప్రోత్సాహానికి ప్రత్యేక నిధులు విడుదలవుతున్న వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల సిబ్బందికి జీతాల సమస్య తలెత్తుతున్నట్లు తెలుస్తుంది దేశంలోని పలు స్వచ్ఛంద సంస్థలు కూడా వీరి జీతాల నిమిత్తం ఆర్థిక సాయం అందిస్తున్నాయి 2022లో పెండింగ్ ఉన్న జీతాలను 2023 జనవరిలో చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం తర్వాత మళ్లీ ప్రకృతి సిబ్బంది వైపు చూసింది లేదు. ఏడు నెలలుగా జీతం రూపేనా చిల్లి గవ్వ అందక నానా తిప్పలు పడుతున్నామని పలువురు సిబ్బంది వాపోతున్నారు

రాష్ట్రం దాటి సేవలు :

ప్రకృతి సేద్యం పై ఉన్న ఆసక్తితో రాష్ట్రం దాటి సేవలందిస్తున్న వారు అనేక మంది ఉన్నారు మన రాష్ట్రంలో తెలంగాణ నుంచి వచ్చి పని చేస్తున్న జోనల్ కోఆర్డినేటర్లు 15 మంది ఉన్నారు అలానే మన రాష్ట్రం నుంచి వెళ్లి మధ్యప్రదేశ్ రాజస్థాన్ మేఘాలయ వంటి రాష్ట్రాల్లో కొందరు పనిచేస్తున్నారు. ఆయా రాష్ట్రాలు సకాలంలోనే జీతాలు విడుదల చేస్తున్న ఆంధ్రప్రదేశ్లో పనిచేసే సుమారు పదివేల మంది సిబ్బంది జీతాలు అందక అల్లాడుతున్నారు జీవామృతం తయారీ, కిచెన్ గార్డెన్ల ఏర్పాటుకు విత్తనాల నిమిత్తమయ్య ఖర్చులకు గ్రామాల్లో పేద రైతులు ముందుకు రావడం లేదు వాటిని సైతం డివిజన్ ఇంచార్జీలు ఐసిఆర్పీలు దుకాణాల్లో అప్పుగా తీసుకొస్తూ కార్యక్రమాలు నిర్వహించాల్సిన దుస్థితి

2.90 లక్షల హెక్టార్లలో..

రాష్ట్రంలో మొత్తం 2.90 లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం జరుగుతుండగా 6.30 లక్షల మంది రైతులు భాగస్వాములుగా ఉన్నారు. వీరందరికీ సూచనలు సలహాలతో సాగు అభివృద్ధికి పనిచేసే సిబ్బందిని ఇబ్బందులు గురి చేస్తుంటే ప్రకృతి సాగు విస్తీర్ణం పెరిగేదెలాగో పాలకులే చెప్పాలి అన్నమయ్య జిల్లాలో వరితో ప్రారంభమైన ప్రకృతి సాగు క్రమేపి మిరప వంగ చిక్కుడు అనప బెండ రకరకాల కూరగాయల పంటలకు జామ మామిడి తోటలకు వేల ఎకరాల్లో కొనసాగుతుంది వందల మంది సిబ్బంది వివిధ హోదాలో పనిచేస్తున్నారు వీరందరికీ జీతాలు పెండింగ్లో ఉన్నాయి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది.

విద్యుత్తు సబ్‌స్టేషన్లు పరిశీలించిన ఉన్నతాధికారులు

విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన విద్యుత్తు ఉన్నతాధికారులు

రైల్వేకోడూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని విద్యుత్తు సబ్‌స్టేషన్లను శుక్రవారం ఎస్ఇ రమణ, డిఇఆర్ చంద్రశేఖర్‌రెడ్డిలు తనిఖీ చేసినట్లు రైల్వేకోడూరు ఎడి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా అనంతరాజుపేట, పట్టణంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లను పరిశీలించి విద్యుత్తు సరఫరా విషయంలో జాగ్రత్తలు పాటించి విద్యుత్తు పునరుద్ధరణ విషయంలో సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ముఖ్యంగా సంబంధిత ఎడి విద్యుత్తు కార్యాచరణ విషయంలో రాజీలేకుండా ఎడి గంగాధర్ పని చేస్తున్నారని ఉన్నతాధికారులు అభినందించారు. ముఖ్యంగా మేజర్ పంచాయతి రైల్వేకోడూరు మండలంలో ఎడిఇ పని చేస్తున్న పనితీరు పట్ల వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సంఘ విద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించాలి

నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ గంగాధర్‌రావు

రాయచోటి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలో సంఘవిద్రోహుల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ గంగాధర్ రావు పోలీస్ అధికారులు ఆదేశించారు రాయచోటి పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని డిఎస్పీలు సిఐలు ఎస్సైలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు ముఖ్యంగా పోలీస్ స్టేషన్ వారిగా గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ మరియు రోడ్డు ప్రమాదాల కేసులు సమీక్షించారు ప్రజలు భద్రతాభావం భరోసాతో జీవించేలా పోలీసు వ్యవహరించాలని సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు రౌడీలు కిరాయి అంతకులపై లోతుగా నిఘా పెంచాలి నిందితులకు శిక్ష లు పడే విధంగా దోహదం చేసే నేర స్థల పరిశీలన సాక్షాదారాల సేకరణ కేసు నమోదు నిందితుల అరెస్ట్ దర్యాప్తు దాఖలు కోర్టు ట్రైల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో పోలీసులకు దిశా నిర్దేశం చేశారు ఫ్యాక్షన్ ప్రభావిత మరియు సమాచాత్మక ప్రాంతాల్లో చిన్న సమస్యలు సైతం తలెత్తకుండా అప్రమత్తంగా పనిచేయాలన్నారు భూతగాదాల్లో పోలీసులు పాత్ర ఎంతవరకు ఉండాలో అంతకే పరిమితం చేయాలన్నారు జిల్లాలో మక్కా క్రికెట్ బెట్టింగ్ లకు తావు లేకుండా చూడాలన్నారు మక్కా బెటర్ నుండి నిర్వాహకుల వరకు ఎవరిని వదలద్దు అన్నారు పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులు పట్ల గౌరవంగా మర్యాదగా వ్యవహరించాలి సమస్య పరిష్కరించాలన్నారు స్పందన పిటిషన్ లపై నిర్దేశిత గడువు లోగా చర్యలు తీసుకోవాలి రోడ్డు ప్రమాదాలు మహిళా సమస్యలు అఘాయిత్యాలపై చట్టపరమైన చర్య తీసుకోవడంతో పాటు ఏటి నియంత్రణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసులు అధికారులను ఆదేశించారు ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి కఠిన చర్యలు తీసుకోవాలని నిఘా పెంచాలన్నారు సైబర్ నేరాలు దిశా యాప్ డ్రగ్స్ వంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు అవినీతి కార్యకలాపాలకు దూరంగా ఉండాలి పోలీస్ ప్రతిష్ట దిగదార్చ విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పమన్నారు ఈ సమావేశంలో అదనపు ఎస్పి డాక్టర్ వి బి రాజ్ కమల్ డిఎస్పీలు సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు

అమ్మవారిశాలలో వైభవంగా వరలక్ష్మి వ్రతం

వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న 160 మంది శాశ్వత ఉభయదారులు

బద్వేలు అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :

శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వరలక్ష్మీ వ్రతం మహోత్సవం కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం, మరియు మహిళా మండలి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు, ముందుగా ఆలయ అర్చకులు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి అభిషేకంతో పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు, అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో 160 మంది శాశ్వత ఉభయ దాతలతో అమ్మవారి శాలలో ఏర్పాటు చేసిన వెండి రథంకు సహకరించిన శాశ్వత ఉభయ దాతలతో శ్రీ వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు, పలువురు భక్తులు వాసవి మాత అమ్మవారిని దర్శించుకొని కాయ కర్పూరం సమర్పించుకొని తమ మొక్కలను తీర్చుకున్నారు, అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావు సెక్రెటరీ కొలిశెట్టి నాగరాజా శ్రీ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి జిల్లా జనరల్ సెక్రెటరీ దేవత లలితా తో పాటు పలువురు మహిళలు ఉబయ దారులకు ప్రత్యేక ప్రసాదాలు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు,

వరలక్ష్మి వ్రతం ఎంతో ప్రీతికరం

శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ఫైర్ ఆఫీస్ పరిధిలో పలువురు మహిళలు వరలక్ష్మి వ్రతం కార్యక్రమంలో పాల్గొన్నారు, మహిళలు ఒకరికొకరు పసుపు గాజులు కుంకుమ స్వీట్లు చందన తాంబూలాలు అందుకని శ్రావణ శుక్ర వారం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, అనంతరం వల్ల%శీ% కోండు ధనలక్ష్మి మాలే ఈశ్వరి, మాలే పాటి కృష్ణ వేని బండారు విజయమ్మ, స్వాతి అచికాల ఉమాదేవి, గొడిసిపాటి రుక్మిణి తో పాటు పలువురు మహిళలు మాట్లాడుతూ శ్రావణమాసం ఎంతో ప్రీతికర మాసమని ఈ మాసంలో వరలక్ష్మి వ్రతం లో పాల్గొనడం వలన అనేక శుభ ఫలితాలు సిద్ధిస్తాయన్నారు, ముఖ్యంగా శ్రావణమాసంలో శుభకరం శ్రీకరం మంగళప్రదం మైన వరలక్ష్మీ మాత వ్రతం ఆచరించడం స్త్రీ సౌభాగ్యభివృద్ధి ధన కనక వస్తు వాహన విద్యాభివృద్ధి అవుతుందని ఆధునిక కాలంలో సాంప్రదాయ భక్తి విధానాలు ఆచరించడం ఎంతో శుభ ఫలితాలను ఇస్తుందన్నారు, బద్వేల్ పట్టణంలోని పలు ఏరియాలలో వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించారు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



మాట్లాడుతున్న ఏపీసీసీ మీడియా సెల్ ఛైర్మన్ తులసిరెడ్డి, తదితరులు

వేంపల్లె, ఆగస్టు 24, ప్రభాతవార్త :

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కోరారు. శుక్రవారం వేంపల్లెలో పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ సమన్వయకమిటి సమావేశం నిర్వహించారు. కమిటి కన్వీనరు షేక్ నజీర్ అహమ్మద్ అధ్యక్షతన తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాయలసీమకు బీజేపీ శనిగ్రహం అని, వైకాపా, టీడీపీలు రాహు, కేతువులుగా దాపురించాయన్నారు. సంజీవిని లాంటి ప్రత్యేకహోదా రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు కాలేదన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదని ఆవేదన వ్యక్తం చెందారు. రాయలసీమకు ద్రోహం చేసిన దుష్టత్రయ పార్టీలు బీజేపీ, వైసీపీ, టీడీపీలను రాయలసీమ పొలిమేరల నుండి అరిమికొడితే తప్ప రాయలసీమ బాగుపడదని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ధ్రువకుమార్‌రెడ్డి, రామ కృష్ణ, ఉత్తన్న, తిరుపాల్‌రెడ్డి, శ్రీకాంత్, మహేంద్ర, మధు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ అమ్మవారి పూజలు

చిట్వేలి, ఆగస్టు 25 ప్రభాతవార్త

శ్రావణమాసం సంతరించుకుని శ్రీ వరలక్ష్మీ అమ్మవారి పూజలను చిట్వేలి మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంటిలోను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిమకు అలంకరణలు, వస్త్రాలు ధరింపజేసి పలురకాల పిండి వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. ఆయురారోగ్య, సకల సౌభాగ్యాలను ఇవ్వాలని అమ్మవారిని కోరారు. వారి శక్తికొలది ముత్తైదువులకు తాంబూలం ఇచ్చి వారి దీవెనలు అందుకున్నారు. కాగా పాత చిట్వేలిలోని శ్రీవీరభద్ర సమేత భద్రకాళి అమ్మవారి ఆలయంలోను, శ్రీ శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలోను, నక్కలపల్లి శివాలయంలోను స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు, పూజలను అర్చకులు నిర్వ హించారు. మహిళలు, భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. ఆలయ పెద్దలు తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు.

బద్వేలు మున్సిపాల్టీ అత్యవసర సమావేశం

అభివృద్ధిపై అధికారులు కౌన్సిలర్లతో చర్చ - స్మశానాల అభివృద్ధి కోసం పది కోట్లు

సుమిత్ర నగర్, శివానగర్, పూసల వాడ, మహబూబ్‌నగర్‌లలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

ఎల్ఓసి లేనిదే విద్యుత్ మీటర్ ఇవ్వలేదని కౌన్సిలర్ల ఫిర్యాదు

బద్వేలు అర్బన్ ఆగస్టు 25 ప్రభాతవార్త :

బద్వేల్ మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి, చేయవలసిన అభివృద్ధిపై బద్వేల్ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిలర్లుతో మున్సిపాలిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈనేపథ్యంలో అధికారులు మున్సిపాలిటీ అజెండాను కౌన్సిలర్లకు చదివి వినిపించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ వాకమల రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయంపై భారత అంతరిక్ష పరిశోధనా శాస్త్రవేత్తల కృషిని అభినందిస్తూ ఆనందం పంచుకున్నారు.అలాగే బద్వేల్ పట్టణంలో స్మశానాల తక్కువగా ఉన్నాయని అందుకు కావలసిన స్థల సేకరణ చేపట్టాలని అధికారులు ను ఆదేశించారు. ఇందుకుగాను 10కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఆయన సభకు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో చుక్కల భూములలో చుక్కలు తొలగించినకానీ బద్వేల్ నియోజకవర్గంలో రెవెన్యూ అధికారులు చుక్కల భూముల విషయంలో విఫలమయ్యారని వైస్ ఛైర్మన్ యర్రగొల్ల గోపాలస్వామి ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ మీటర్ల కోసం ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఎన్.ఓ.సి లేనిదే విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని 33వా వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత సభ దృష్టికి తెచ్చారు.అలాగే బద్వేల్లో 35 వార్డులు ఉండగా గతంలో ఒక్కొక్క వార్డుకు ఒక రేషన్ షాపును ఇవ్వాలని తీర్మానం చేసిన ఇంతవరకు కార్యరూపం కాల్చలేదని కౌన్సిలర్లు ప్రశ్నించారు. 9,10,14,15,16 వార్డులలో త్రాగునీటి సమస్య అధికంగా ఉన్న ఈ విషయం పాలకులకు తెలిసినప్పటికీ, సభలో చర్చించకపోవడం దురదృష్టకరం, గతంలో పై వార్డుల నీటి సమస్యపై బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి అధికారులను హెచ్చరించిన ఫలితం లేకుండా పోయింది, వారానికి ఒకసారి నీటి సరఫరా చేస్తున్న సంబంధిత అధికారులు కానీ, పాలకులు కానీ పట్టించుకోకుండా పోవడం శోచనియం, బ్రహ్మసాగర్‌లో సమృద్ధిగా నీరున్న వీటిని సరఫరా చేయడంలో మున్సిపాలిటీ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు, కొన్ని వార్డులలో డైలీ నీటి సరఫరా అవుతున్న కేవలం సుమిత్ర నగర్, శివానగర్,పూసలవాడా, మహబూబ్నగర్ లో మాత్రమే నీటి కొరత ఏర్పడుతుంది. ఈ వార్డులపై పాలకులకు, అధికారులకు, నిర్లక్ష్య ధోరణి ఉన్నట్లు అర్థమవుతుంది. అలాగే డ్రైనేజీలు శుభ్రంపై కానీ, చెత్త సేకరణపై కానీ ఎటువంటి చర్చ జరగలేదు, బద్వేల్ మున్సిపాలిటీలో దోమల బెడద ఎక్కువ అయిందని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కొందరు కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి డి ఈ సుమన్ రెడ్డి ఏఈ దీప్తి విద్యుత్ శాఖ ఏఈలు మేరి షర్మిల రాణి చిన్నయ, మున్సిపాలిటీ, సచివాలయాల అధికారులు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నుంచి రాజంపేట మార్కెట్‌కమిటి ఛైర్మన్ పోలి సుబ్బారెడ్డి సస్పెన్షన్

నేడు చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరిక

రాజంపేట అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

రాజంపేట మార్కెట్‌కమిటి ఛైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డిని అధికార పార్టీ సస్పెన్షన్ చేసింది. ఈ మేరకు వైకాపా జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి పోలి వెంకటసుబ్బారెడ్డిని సస్పెన్షన్ చేస్తున్నట్లు అధికారికంగా శుక్రవారం ప్రకటన జారీ చేశారు. కాగా నెల రోజుల క్రితమే సుబ్బారెడ్డి తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును కలిసిన విషయం తెలిసిందే. గత వారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కూడా యువగళం పాదయాత్రలో కలిశారు. లోకేష్‌తో చర్చల అనంతరం ఈనెల 26న పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే వైకాపా అధిష్టానం సుబ్బారెడ్డిని సస్పెన్షన్ చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా సుబ్బారెడ్డి శనివారం విజయవాడలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. సుబ్బారెడ్డి తెలుగుదేశంలో చేరేందుకు చంద్రబాబును కలిసిన 2 రోజులకే గతనెల 4న సుబ్బారెడ్డి తల్లి, మరదలు మరొకరిపై భూ ఆక్రమణల వ్యవహారంలో మన్నూరు పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఒకవైపు క్రిమినల్ కేసులు నమోదు చేసి తిరిగి పార్టీలోకి రప్పించేందుకు పార్టీ వర్గాలు ప్రయత్నించాయి. ఈ ప్రయత్నం సఫలం కాకపోవడం, తెలుగుదేశంలో చేరేందుకు కార్యక్రమం ఖరారు కావడంతో ఎట్టకేలకు వైకాపా పార్టీ నుంచి సుబ్బారెడ్డిని సస్పెన్షన్ చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు శుక్రవారం రాజంపేటలో తెలుగుదేశంపార్టీలో చేరనున్నట్లు పార్టీ అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడును పోలి సుబ్బారెడ్డి కలిశారు. సుబ్బారెడ్డి పార్టీలో చేరికపై అక్కడే ఉన్న పార్టీ నాయకులతో బత్యాల మాట్లాడించారు. సుబ్బారెడ్డి చేరికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటామని చెప్పినట్లు సమాచారం.

మార్కెట్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సస్పెషన్

రాయచోటి, ఆగస్టు 25, ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా రాజంపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పోలి రామసుబ్బమ్మ వైస్ ఛైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డి లు వైసిపి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తుండడంతో వైసిపి పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు పార్టీకి చాలా కాలంగా వ్యతిరేకంగా వ్యవహరిస్తుండటంతో సస్పెండ్ చేశారు పార్టీకి ఎవరైనా సరే నిబంధనలు ప్రకారం పని చేయాలని లేకపోతే ఎంత వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు.

రాయచోటిలో ముంబాయి డ్రగ్స్ ముఠా కలకలం

రాయచోటి, ఆగస్టు 25, ప్రభాతవార్త :

రాయచోటి పట్టణంలో ముంబయి డ్రగ్స్ ముఠా ఉన్నట్లు ముంబై పోలీసులు లొకేషన్ ఆధారంగా శుక్రవారం అరెస్టు చేసి తీసుకెళ్లారు రాయచోటి పోలీసుల సహకారంతో వీరబల్లి మండలం ఓదివీడు సమీపంలోని ఓ పామ్ హౌస్ పై దాడి చేసి నిందితులు అరెస్ట్ చేసి ముంబాయి పోలీసులతో రాయ చోటి అర్బన్ పోలీసులు పంపినట్లు తెలిసింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

టిటిడి పాలక మండలి సభ్యుడుగా యానాదయ్య

కడప, ఆగస్టు 25 ప్రభాతవార్త :

టిటిడి పాలక మండలి సభ్యులుగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సిద్దవటం యానాదయ్యను నియమించారు. శుక్రవారం రాత్రి పాలక మండలి సభ్యునిగా ప్రకటించారు. 24 మంది సభ్యులుతో కొత్త పాలక మండలి కొలువు తీరగా కడప నుంచి టిటిడి కార్యవర్గంలో సిద్దవటం యానాదయ్యకు సభ్యుడుగా చోటు

ఆర్టీసీ బస్సు- ద్విచక్రవాహనం ఢీకొని

ఒకరి మృతి- ఇద్దరికి తీవ్రగాయాలు

పీలేరు,ఆగస్టు 25 ప్రభాతవార్తః

పట్టణంలోని తిరుపతిరోడ్డు మార్గంలో శశి ఆర్థో ఆసుపత్రి ఎదురుగా ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహ నం ఢీకిని ఇద్దరికి స్వల్పగాయాలైన సంఘటన పట్ట ణంలో చోటుచేసు కుంది. పీలేరు అదనపు ఎస్సై రమణయ్య వివరాల మేరకు మండలం లోని మేళ్ళచెరువు గ్రామం నల్లగుట్ట పల్లెకి చెందిన మీనాక్షి(22) చెన్నప్ప గారి పల్లెకు చెందిన రెడ్డెయ్య భార్య విజయలక్ష్మి(23) కోటపల్లెకు చెందిన కవిత ముగ్గురు కలిసి ద్విచక్రవాహనంలో కూలి పనికి వెళుతుండగా శశిఆర్థో ఆసుపత్రి ఎదురుగా వస్తున్న హిందూపురం డిపోకు చెందిన బస్సు ఢీకొనడంతో హుటా హుటిన అక్కడే ఉన్న ఆసుపత్రికి తరలించగా వైద్యులు స్కానింగ్ కోసం తరలించే క్రమంలో విజయలక్ష్మీ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాల విజయలక్ష్మిని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో ఇద్దరికి స్వల్ప గాయాలు కావడం తో వారికి చికిత్స అందించారు. మృతురాలి అన్న కుంచారవి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జాబ్ మేళాను విజయవంతం చేయాలి

పీలేరు, ఆగస్టు 25 ప్రభాతవార్తః

నేడు జరిగే మెగా జాబ్ మేళాలను విజయవంతం చేయ డాని కి అందరం కషిచేయాలని మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డి కోరారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో శనివారం 26వ తేదీ మదనపల్లె మార్గంలోని ప్రభుత్వ హైస్కూల్ నందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాలను విజయ వంతం చేయాలని కోరారు. మెగాజాబ్‌మేళా నిర్వహించే ప్రదేశాన్ని తెలుపుతూ ప్రచార రథం బ్యానరు ద్వారా ప్రజలకు అవగాహన ఏర్పాట్లు చేశారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. అధిక సంఖ్య లో నిరుద్యోగులు హాజరై జాబ్‌మేళాను విజయవంతం చేసి ఉద్యోగాలు పొందాలని కోరారు.

29 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం- ఒకరు అరెస్టు

పీలేరు, ఆగస్టు 25 ప్రభాతవార్తః

స్థానిక ఎస ఈబీ సీఐ గురు ప్రసాద్‌కు అందిన రహస్య సమా చారం మేరకు పట్టణంలోని గాంధీ రోడ్డులో దాడులు నిర్వహించగా వెంకట రమణ వద్ద 29 టెట్రా ప్యాకెట్లు కర్నాటక మద్యం, సుమారు 2.5 లీటర్లు కలిగి ఉండగా అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. ఈ దాడిలో ఎస్సై లక్ష్మీ నర సయ్య, సిబ్బంది యోగానంద, రాఘవయ్య, సుధాకర్, బాలకష్ణ పాల్గొన్నారు.

29న మాజీ ముఖ్యమంత్రిచే బిజెపి సమీక్ష

రాజంపేట అధ్యక్షులు ఏవి.సుబ్బారెడ్డి

మదనపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి ఈనెల 29న కలికిరిలోని ఆర్‌అండ్‌బి అతిథి భవనం వద్ద మదనపల్లె నియోజక వర్గ బిజెపి కార్యకర్తలచే సమీక్ష సమావేశంనిర్వహించనున్నట్లు రాజం పేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి ఈనెల 26న కలికిరికి విచ్చేస్తున్నట్లు తెలిపారు. 27న 10గంటల నుంచి 12గంటల వరకు పీలేరు అసెంబ్లీ, 1.30గంటల నుంచి 3గంటల వరకు పుంగనూరు అసెంబ్లీ 3.30గంటల నుంచి 5.30గంటల వరకు రాయచోటీ అసెంబ్లీ, 28న 10గంటల నుంచి 12గంటల వరకు రాజంపేట అసెంబ్లీ, 2గంటల నుంచి 4గంటల వరకు కోడూరు, 29న 10గంటల నుంచి 12గంటల వరకు మదనపల్లె, 2గంటల నుంచి 4గంటల వరకు తంబళ్ళపల్లె అసెంబ్లీ బిజెపి కార్యకర్తలతో సమావేశం ఉంటుందన్నారు. రాజంపేట పార్లమెంటరీ నియోజక వర్గంలోని బిజెపి కార్యకర్తలు సమావేశంకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దుమ్ము, దూళితో అవస్థలు

దువ్వూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో రహదారులు, భవనాల శాఖకు సంబంధిం చిన రోడ్లపై దుమ్ము, దూళితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజుల క్రితం దువ్వూరు - ప్రొద్దుటూరు వెళ్లే రహదారిలో పోలీసు నివాస గృహాల వద్ద ఎక్కువగా నీరు నిలబడుతుందనే ఉద్దేశంతో ఎర్రమట్టి తోలారు. దీని వల్ల ఎక్కువ దుమ్ము, దూళి వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. పోలీసు గృహాల నుంచి దర్గా చెట్టు వరకు ఎక్కువగా దుమ్ము వ్యాపిస్తోంది. మైదుకూరు రోడ్డులో కూడా దుమ్ము ఎక్కువ రావడంతో ప్రజలు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు, భవనాల శాఖాధికారులు స్పందించి దుమ్ము, దూళి లేకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉన్న చోట్ల మట్టి వేసి సిమెంటు రోడ్లు వేసేలా ప్రయత్నించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అలుపెరగని నిరంతర యోధుడు ముస్లిం ఐక్యవేదిక

రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త:

ఈనెల 27న గుంటూరులో జరగనున్న ముస్లిం ఐక్యవేదిక సమావేశాన్ని విజయవంతం చేయాలనే దృఢ సంకల్పంతో గత నెల రోజుల నుంచి అలుపెరగ కుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి దాదాపు వివిధ పార్టీలకు చెందిన 200 మందిని వ్యక్తిగతంగా కలిసి ఆహ్వాన పత్రాలను అందజేసి అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు కలిసి గుంటూరులో ముస్లిం ఐక్య వేదిక సమావేశాన్ని విజయవంతానికి కృషి చేస్తున్న ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్య క్షులు సయ్యద్ సలావుద్దీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లిం లు, మేధావులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయ పార్టీలు అవలంభిస్తున్న ముస్లిం వ్యతిరేక విధానాలను చర్చించి తమ హక్కుల కోసం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

అన్ని వసతులతో శ్రీనారాయణి ఆసుపత్రి

- మేయర్ సురేష్‌బాబు, టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, ఆగస్టు 25, ప్రభాతవార్త:

కడప నగరంలోని నాగరాజు పేటలో శ్రీ నారాయణి ఆసుపత్రి సేవలు అందుబాటులో ఉన్నాయని కడప నగర మేయర్ సురేష్‌బాబు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శుక్ర వారం శ్రీనారాయణి కేర్ ఆసుపత్రిని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా ఈ ఆసుపత్రి ఏర్పాటు చేశారని తెలిపారు. ఎంతో ఇష్టపడి కడపలో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించాలని ముందుకు వచ్చిన డా.భార్గవ్ రామ్‌ను అభి నందించారు. అనంతరం పోసినపల్లి డ్టార్ చరిస్మా మాట్లాడుతూ స్త్రీలకు సంతానం లేని వారి కోసం ప్రత్యేక చికిత్స మా వద్ద ఉందన్నారు. సులభ కాన్పులకు వైద్యం చేయడం మా ప్రత్యేకతన్నారు. బటన్ హోల్ ఆపరేషన్ అన్ని రకాల ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ భార్గవ్‌రామ్ మాట్లాడుతూ ఎంబీబీఎస్ ఉస్మానియాలో చేసి డీఎన్బీ ఢిల్లీలో చేశానని డెర్మ టాలజీ సంబంధించిన వ్యాధులకు నా వంతు నాణ్యమైన వైద్య సేవలు ఫొటో థెరపీ లేజర్ ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కడప జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బంధు మిత్రులు, రాజకీయ నాయకులు, నగర ప్రముఖులు, డాక్టర్లు పాల్గొన్నారు.

మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ

చలో హైదరాబాదు విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలిరావాలి

పీలేరు, ఆగస్టు 25 ప్రభాతవార్తః

షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీ కరణ లక్ష్యసాధనకై మహా జననేత మాన్యశ్రీ మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబరులో చలో హైదరా బాదు మాదిగల విశ్వరూప మహాసభ ను విజయవంతం చేయాలని ఎం ఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ మాదిగ పిలుపునిచ్చారు. చలో హైదరాబాదు విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి ప్రచారంలో భాగంగా పీలేరు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రచారరథాని ్న ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకష్ణ మాదిగ ఆధ్వర్యంలో సెప్టెం బరులో నిర్వహించే మాదిగల విశ్వరూపమహాసభకు లక్షలాదిమంది ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో అన్న మయ్య జిల్లా ఇన్‌చార్జి కేఎన్ రాజు మాదిగ, చిత్తూరు ఉమ్మడి జిల్లాల కన్వీనర్ దుడ్డు రామకష్ణ, రవీంద్ర, గండికోట వెంకటేష్, సుధాకర్‌బాబు, ప్రేమ్ కుమార్, చిన్న, తిరుపాల్, రఘునాథ్, గోపి, వెంకటాచలపతి, శ్రీని వాసులు, గురవయ్య, విశ్వనాథ్, బాస్కర, రాజశేఖర్, ముత్తయ్య, నరేష్, రామలక్ష్మణ్, మంజుల, పార్వతి, సరోజ, నిర్మల, రెడ్డెమ్మ, మాధవి, సావిత్రి, మల్లీశ్వరి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

మహనీయుల సేవలు మరువలేనివి..

- కడప డీఎస్పీ షరీఫ్

కడప వైద్యవిభాగం, క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త

మహనీయులు మనకు మార్గదర్శకులని వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం మరింత అభివృద్ధి పనులు చేయాలని కడప డీఎస్పీ షరీఫ్ అన్నారు. శుక్రవారం శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ తాను రచించిన అరు శయ్య కరుణయ్య పుస్తకాన్ని డీఎస్పీని కలిసి ఆయన కార్యాలయంలో అందిం చారు. ఈ సందర్భంగా డీఎస్పీ షరీఫ్ మాట్లాడుతూ ఏదైనా ఒక పనిని చేయా లన్నా, సంస్థను ఏర్పాటు చేయాలన్నా కృషి, పట్టుదల ఉండాలని చెప్పారు. స్థాపించిన వాటి ద్వారా అనేక మందికి ఉపయోగపడేలా చేసిన బిషప్ అరుశయ్య అందరికీ మార్గదర్శకమన్నారు. ఈ ప్రాంతానికి మరికొంత మంది అవసరం కానున్నారని పేదరికాన్ని రూపుమాపడానికి, ఉన్నతమైన విద్యను అభ్యసించ డానికి, ఆరోగ్యంతో జీవించడానికి మరికొంత మంది ముందుకు రావాలని వారి సేవల ద్వారా ఈ ప్రాంతానికి మరింత అభివృద్ధి జరిగి ఉందుకు నడిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జ్యోతి, జార్జీ పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన పొలతల క్షేత్రం

పెండ్లిమర్రి, ఆగస్టు 25, ప్రభాతవార్త:

సామూహిక వరలక్ష్మీ వ్రతం సందర్భంగా పొలతల శ్రీమల్లేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. వరలక్ష్మీ వ్రతం కోసం మహిళలు ఉద యాన్నే క్షేత్రానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో శివపార్వతులను దర్శించుకున్నారు. శ్రావణ మాస 2వ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ముత్తైదువలతో పురో హితులు కె.బాలసుబ్రమణ్యం పృథ్వీనాథ్‌శర్మ తిరుమల వేద పండితులు ఆలయ అర్చకులు ఆచారత్వాన జరిపారు. మొదట ప్రత్యేక వేదిక నందు అమ్మవారిని అలంకరించి మంత్రోచ్చారణ మొదలుపెట్టారు. వరలక్ష్మీ వ్రతానికి సుమారు 150 మంది ముత్తైదువులకు ఆలయం తరుపున పూజా సామగ్రిని అందజేసి తదుపరి వారితో భక్తిశ్రద్ధలతో వేద పండితులు వరలక్ష్మీ వ్రతాన్ని సామహికంగా వేద మంత్రాలతో నిర్వహించారు. ఈ వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం ద్వారా సకల సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు, లక్ష్మీ కటాక్షం కలుగుతాయని ఆలయ అర్చక స్వాములు తెలిపారు. తదనంతరం వరలక్ష్మీ వ్రత మహత్యం తెలిపారు. పూజ అనంతరం భక్తాదులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ ఎ.రాజగోపాల్‌రెడ్డి, గంగనపల్లి వైస్ ప్రెసిడెంట్ ఎ.నాగ మల్లారెడ్డి, భక్తాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తు ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:

వైఎస్ఆర్ జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వ జిల్లా పరిషత్ మండల పరి షత్ ఎయిడెడ్ పురపాలక యాజ మాన్యాలు ఏపీఆర్‌ఈఐఎస్, ఏపీఎస్ ఈఆర్ ఈఐఎస్, ఏపీటీడబ్ల్యూ ఆర్‌ఈఐఎస్ అన్ని ఇతర యాజమాన్యాలు (ప్రైవేటు యాజమాన్యం తప్ప)ఉపాధ్యాయ అవార్డులకు ఆహ్వానం, ప్రాథమిక, ప్రాథమి కోన్నత ఉన్నత పాఠశాలల్లో పని చేస్తూ కనీసం 10 సంవత్సరాలు టీచింగ్ అనుభవం గల కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు జిల్లా స్థాయి ఉపాధ్యాయ పురస్కారం-2023 అవార్డుకు కడప.ఇన్‌లో సంబంధిత తనిఖీ అధికారి వారి కార్యాలయాల్లోనూ ఉంచడం జరిగిందని విద్యాశాఖాధికారి తెలిపారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులకు కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇవ్వాలి

బద్వేలు, ఆగస్టు 25 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రైవేట్ ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేందుకు వీలుగా సెప్టెంబర్ 5వ తేదీన జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ టీచర్లను, లెక్చరర్ లను గుర్తించి సత్కరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంటా వెంకటయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటెండర్ స్థాయి ఉద్యోగి నుండి ఐఏఎస్ ఆఫీసర్లు మరియు ఎమ్మెల్యేలు, మంత్రుల పిల్లల అందరికీ అత్యుత్తమ బోధన ప్రైవేట్ ఉపాధ్యాయులు అందిస్తున్నారు. అంతేకాకుండా ఎంసెట్ మరియు ఐఐటి, నీట్, వంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలలో ర్యాంకర్లుగా తీర్చి దిద్దే ఘనత ప్రైవేట్ టీచర్లకు లెక్చరర్‌లకు ఉంది. అటువంటి ఘనత ఉన్న ప్రైవేటు ఉపాధ్యా యులకు ఎందుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇవ్వకూడదని ఆయన ప్రశ్నించా రు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పురుషుల కళాశాలలోని జంతుశాస్త్ర శాఖ వారి ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ క్విజ్

కడప, ఆగస్టు 25 ప్రభాతవార్త :

జంతువు శాస్త్ర శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ నిర్వాహక అధికారి అయి నటువంటి నెల్లూరు లైన్ క్లబ్ అధ్యక్షుడు సుబ్బారావు గారి ఆధ్వర్యంలో ఈ రోజు ఇన్నోవేటివ్ టెక్నాలజీ అనే అంశం పైన క్విజ్ నిర్వహించడం జరిగింది. జం తు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి రవి శేఖర్ మాట్లాడుతూ ఇటువంటి క్విజ్ లను కండక్ట్ చేయడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రతను పెంచడమే కాకుండా అధునా తన విజ్ఞానం పట్ల విద్యార్థుల దృష్టిని కేంద్రీకరించడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు. నిర్వాహక కర్త వివిధ రకాల ప్రశ్నల చేత విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడంతో పాటు ప్రజ్ఞ గల విద్యార్థులను పథకాలు మరియు సర్టిఫికెట్ల ద్వారా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వైస్ సావిత్రి మాట్లాడుతూ ఇటువంటి క్విజ్ లను కండక్ట్ చేయడం ద్వారా విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్నటువంటి ప్రజ్ఞను వెనుక తీయుటంతో పాటు కాంపిటేటివ్ ఎగ్జామినేషన్స్ వైపు వాళ్ళ దృష్టిని స్వీకరిం చడానికి కూడా తోడ్పడతాయని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వి నాగేంద్ర కుమార్ నాగేంద్ర కుమార్ మరియు విద్యార్థినిలు పాల్గొ న్నారు. విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం గౌరవ ముఖ్య అతిథి ద్వారా చేయడం జరిగినది.

నేటి నుండి నూతన సచివాలయ సేవలు వినియోగించుకోండి : ఎంపిపి

వీరబల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

నేటి నుండి మండల కేంద్రంలోని సచివాలయ సేవలను వినియోగించుకోండి అని ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వైసిపి నియోజకవర్గ నాయకుడు గాలివీటి విజయసాగర్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, జడ్పిటిసి శివరాం గౌడ్ లతో కలసి వరలక్ష్మీ వ్రతం రోజున నూతన సచివాలయంలోకి మారారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగనన్న సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు దగ్గరగా చేశారన్నారు. ఈ సచివాలయానికి ఎంపీ మిధున్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు, అనంతరం గడపగడప కార్యక్రమంలో భాగంగా ఈ సచివాలయాన్ని రాష్ట్ర అటవీ శాఖ మరియు,ఎన్విరాన్మెంట్ అండ్ సైన్స్ టెక్నాలజీ, మైన్స్ అండ్ జియాలజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారని తెలిపారు. ఈ సచివాలయానికి మౌలిక సదుపాయాలు తన సొంత నిధులతో ఏర్పాటు చేయడమే కాకుండా అడ్డంకులుగా ఉన్న విద్యుత్ మెయిన్ లైను ను తొలగించారన్నారు. ఈ సంద ర్భంగా ఆయన గ్రామ ప్రజలందరూ తమకు కావాల్సిన సేవలను నేటినుండి నూతన సచివాలయంలో పొందాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లీశ్వరి, పంచాయతీ సెక్రటరీ లంక చంద్రుడు, పెద్దివీడు సర్పంచ్ నాగిరెడ్డి, వైసీపీ నాయకులు ఆరంరెడ్డి, హరినాథ్ రెడ్డి, కొండూరు సుబ్బరామ రాజు, మోడం నాగభూషణం. మరియు సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కమలాపురం, ఆగస్టు 25, ప్రభాతవార్త:

కడప-తాడిపత్రి జాతీయ రహదారిలో కమలలాపురానికి సమీపంలోని పాపాఘ్ని నది అప్రోచ్ రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసుల సమాచారం మరకు ఆధోని జిల్లా డోన్ నియోజకవర్గంలోని కొండపేటకు చెందిన దూదేకుల సుభాన్‌బాషా (19) కొంత కాలంగా అన్నమయ్య జిల్లా గాలివీడుకు ద్విచక్రవానంలో బయలుదేరాడు. శుక్రవారం తెల్లవారుజామున అప్రోచ్ రోడ్డుపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తీవ్ర గాయాలతో ఆయన సంఘటనా స్థలంలో పడిపో యాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన క్షతగాత్రు డిని చికిత్స నిమిత్తం కడప సర్వజన ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అవివాహితుడైన సుభాన్‌బాషాకు తల్లిదండ్రులు, ఒక సోదరుడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిన్నపెద్దయ్య తెలిపారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతం

పోరుమామిళ్ల ఆగస్టు 25, ప్రభాతవార్త

పోరుమమిల్లలో ఘనముగా వం లక్ష్మి వ్రతం పూజలు నిర్వ హించారు. పొరుమమిల్లలోని వేణుగోపాల స్వామి దేవస్థానం అమ్మవారుశాల వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తి శ్రద్ధలతో ప్రజలు పూజలు నిర్వహించారు తెల్ల వారు జాము నుంచే బక్తాడులు భక్తిశ్రద్ధలతో దేవుని దర్శించుకొని కుంకు మార్చ నలు తదితర పూజలు నిర్వహించారు

సజ్జల దృష్టికి సర్పంచుల సమస్యలు

ప్రొద్దుటూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సర్పంచుల కు సహకరించాలని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శు క్రవారం కడప లో సజ్జలను మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు విన్నవించారు. 15వ ఫైనాన్స్ నిధుల సద్వినియోగానికి సర్పంచుల కు అవకాశం కల్పించాలని కోరారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై సజ్జల సానుకూలంగా స్పందించారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పరిధిలోని 13వ వార్డు స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి విజయం సాధించడం పై సజ్జల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొని రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని ఆయన అభినందించారు. వార్డు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఎంపిడవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

వ్యవసాయశాఖ అధికారిపై మండిపడ్డ ఎమ్మెల్యే

ఖాజీపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :

వ్యవసాయ శాఖ అధికారుల పై స్థానిక శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి మండిపడ్డారు శుక్రవారం నాడు ఖాజీపేట ఎంపీడీవో కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'వార్త'లో గురువారం నాడు ప్రచురితమైన "సచివాలయాల్లో కానరాని సిబ్బంది" అనే శీర్షిక రావడంతో మం డల సర్వసభ్య సమావేశంలో మండల అధ్యక్షుడు వ్యవసాయ శాఖ అధికారులను వివరణ కోరగా పొంతన లేని సమాధానం చెప్పడంతో నాయకులు ఆగ్రహించడం తో వ్యవసాయ శాఖ ఏడి జోక్యం చేసుకొని వ్యవసాయ శాఖ అధికారిణి ని వెను కేసుకొచ్చే ప్రయత్నం చేయగా ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఆరు నెలల నుండి వ్యవ సాయశాఖ అధికారి కార్యాలయాన్ని ఎందుకు తెరవడం లేదని వ్యవసాయ శాఖ ఏడిని ప్రశ్నించగా ఏడి సమాధానం ఇస్తూ ప్రతిరోజు వ్యవసాయ శాఖ కార్యాల యాన్ని తెరవమని వ్యవసాయ శాఖ అధికారికి చెబుతామని చెప్పారు. మరోసారి ఇలా జరిగితే చర్యలు తప్పవనీ ప్రతి ఒక్కరూ వృత్తి ధర్మాన్నిపాటించాల్సిన అవ సరం ఎంతైనా ఉందని లేకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందనీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి అన్నారు. వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి సిద్దు గారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నందిపాడు కాలనీ, పేరారెడ్డి కొట్టాలు వాసులకు స్మశానానికి స్థలాన్ని ఏర్పాటు చేయాలని, మోడల్ స్కూల్ ఎదురుగా దారికి ప్రక్కనే చని పోయిన వారిని పూడ్చుకోవడం ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే, స్థానిక ఎమ్మార్వో గారి దృష్టికి తీసుకెళ్లారు. దానికి ఎమ్మెల్యే స్మశానానికి స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో గారిని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, ఎంపీపీ సిద్దిక్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ కరిముల్లా మండల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు .

పిచ్చికుక్క కాటుతో పశువులకు తీవ్ర గాయాలు

రామాపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మండలంలోని కసిరెడ్డి గారిపల్లె పంచాయతీ కొత్తపల్లికి చెందిన పాడి రైతులకు సం బంధించిన 10 ఆవులకు గేదెలకు పిచ్చికుక్క కరసి తీవ్ర గాయాలు అయినట్లు పశువైద్యాధికారి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పశువుల వద్ద కు ఆయన వెళ్లి పరీక్షలు చేసి పిచ్చి కుక్కకు సంబంధించి పశువులకు టీకాలు టీ టీ ఇంజక్షన్లు వేశామన్నారు. పిచ్చికుక్క కరిసిన పశువులకు సంబంధించిన ఇంజక్షన్లు తేదీలు 3 7 .14 .30. రోజుల్లో ఏఆర్ వి టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. వీటికి దానా మరియు మేపును ఆరోగ్యమైన పశువులతో కలిపి వేయ రాదన్నారు అన్నారు. వీటిని రాత్రి వేళలో ప్రత్యేకంగా ఉంచాలన్నారు. జూనోటిక్ వ్యాధి కనుక మనుషులు తగిన జాగ్రత్తలు పశువుల గురించి తీసుకోవాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌పీ గణేష్ రైతులు పాల్గొన్

వైభవంగా వరలక్ష్మి వ్రతం పూజలు

మహిళలకు వాయనాలు పంపిణీ

మదనపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :

పట్టణంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరి గాయి. పలు ఆలయాల్లోనూ, ఇళ్ళల్లో పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. రెడ్డప్ప నాయుడు కాలనీలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అతిథి భవనం వద్ద వరలక్ష్మి వ్రతం పూజలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో హిందువుల ఇళ్ళన్నీ దేవాలయాలుగా మారుతాయన్నారు. ఈనెలలో శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం ఎంతో ప్రాధాన్యత సంతరిం చుకొందన్నారు. అష్టలక్ష్మిల్లో వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మి అని శ్రావణ శుక్రవారం రోజున ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా పూజిస్తారన్నారు.

అనపగుట్టలో చెత్తకు నిప్పు

ఇబ్బందుల్లో ప్రజలు

మదనపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని 1వ వార్డు అనపగుట్టలో శానిటేషన్ వారు సేకరించిన చెత్తకు నిప్పు పెట్టడంతో ఆ మార్గాన వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అనపగుట్టతో పాటు శ్రీవారినగర్ ప్రాంతంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ఇంటింటా సేకరించిన చెత్తను అనపగుట్ట రోడ్డు మార్గాన డంపింగ్ చేయడం జరుగుతోంది. ఈ చెత్తకు ఒక్కసారిగా నిప్పు పెట్టడంతో పొగ కాలుష్యం తో మార్గాన వెళ్ళే వాహనదారులతో పాటు ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నారు. సేకరించిన చెత్తన శానిటేషన్ సిబ్బంది డంపింగ్‌యార్డుకు తరలించకుం డా ఇక్కడే నిప్పు పెట్టడం వల్ల పొగ కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి సైతం గురవుతున్నారు. శానిటేషన్ అధికారులు స్పందించి అనపగుట్ట ప్రాంతంలో సేక రించిన చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించాల్సిం దిగా పలువురు కోరుతున్నారు.

న్యాయం చేయండి

ఓ వివాహిత విన్నపం

మదనపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :

తన భర్త నుంచి న్యాయం చేయాలని శిరీష అనే మహిళ విన్నవించుకొంది. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2017లో హైదరా బాద్‌లో ఉద్యోగం చేస్తున్న తనకు ఫేస్‌బుక్ ద్వారా మోడెం స్వామికొండ పరిచ యమై ప్రేమిస్తానంటూ నమ్మించి ప్రేమ వివాహం చేసుకొన్నాడన్నారు. నాలు గేళ్ళు పాటు బెంగుళూరులో సజావుగా కాపురం సాగిందన్నారు. 2021లో తనను నమ్మించి మదనపల్లెకు తీసుకు వచ్చిప్పటి నుంచి చిత్రహింసలకు గురి చేస్తున్నాడరన్నారు. ఈ విషయంపై రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఇచ్చిన కౌన్సిలింగ్ ద్వారా బాగా చూసుకొంటానని నమ్మించి రోజూ మద్యం సేవించి చిత్రహింసలకు గురి చేసేవాడరన్నారు. లక్ష్మి అనే వివాహితతో సహజీవనం చేస్తూ తనకు విడాకులు ఇవ్వాలని కోరుతున్నాడని తెలిపింది. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరింది.

బి.కొత్తకోట కమీషనర్‌గా మనోహర్

మదనపల్లె(బి.కొత్తకోట), ఆగస్టు 25 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె నియోజక వర్గ బి.కొత్తకోట నగర పంచా యితీ కమీషనర్‌గా పిఆర్. మనోహర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతం లో బి.కొత్తకోట మున్సి పల్ ఇన్‌చార్జ్ కమీషనర్‌గా చిత్తూరుజిల్లా పుంగ నూరు పురపాలక కమీషనర్ పి.నర సింహా ప్రసాద్ ఇన్‌చార్జ్ కమీషనర్‌గా కొనసాగారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరి పురపాలక సంఘం మేనేజర్‌గా పనిచేస్తున్న పిఆర్.మనోహర్‌ను బి.కొత్తకోటకు బదిలీ చేస్తూ పురపాలక శాఖడైరెక్టర్ పి.కోటేశ్వర్ రావు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనను మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గాలకు చెందిన పలువురు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

పశువులకు ఉచితంగా చర్మవ్యాధి టీకాలు

రామసముద్రం, ఆగస్టు 25 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం లోని పెద్దకురపల్లె పంచాయితీ తిరుమల రెడ్డిపల్లె లో శుక్రవారం పాడి ఆవులకు ఉచితంగా టీకాలు పశు వైద్యాధికారిణి దివ్య ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లా డుతూ పశువులకు టీకాలు వేయడంతో పాటు పశువులను శుభ్రంగా కడిగి మంచి ప్రదేశాల్లో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏహెచ్ఎ నాగ భూషణం, దామోదర్‌రెడ్డి, వైఎస్ఆర్ సిపి యువ నాయకులు సర్దార్ బాషా, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, అలీషా, రెడ్డిరామయ్య, వెంకట్ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతం

రామసముద్రం, ఆగస్టు 25 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలో శుక్రవారం వైభవంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేసి పట్టువస్త్రాలు, బంగారు, ధనం, పలు రకాల పండ్లు, పిండివంటలు సమర్పించారు. వ్రతం గురించి పూజ విధానంపై అర్చకులు అనీల్‌స్వామి వివరించారు. వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించిన వారికి సంపదలను అనుగ్రహిస్తుందని వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించిన వారికి లక్ష్మీకటాక్షం లభిస్తుందని అర్చకులు తెలిపారు. ఈ పూజల్లో మహిళలు పాల్గొన్నారు.

సచివాలయాలు దేశానికే ఆదర్శం

సర్పంచ్ మహేష్‌బాబు

మదనపల్లె, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివా లయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని కొత్తవారిపల్లె సర్పంచ్ మహేష్‌బాబు తెలిపారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా సచివాలయంలో ఘనం గా లక్ష్మీదేవిని పూజించి హిందూ సాంప్రదాయ ప్రకారం అర్చకులచే గ్రామ సచివాలయంలోకి సర్పంచ్ ప్రవేశిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి సచివాయాలను ప్రవేశపెట్టారన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా బాగుండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. నవరత్న పథకాల ద్వారా అర్హులైన వారందరూ లబ్ది పొందు తున్నారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ అభివృద్ధి పథకంలో నడిపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ గిరి, విఆర్ఓ శంకర, వార్డు సభ్యులు సుబ్రమణ్యం, సురేష్ రమణయ్య, శ్యామమూర్తి, కన్వీనర్లు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతం

మదనపల్లెక్రైం, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మదనపల్లె అర్బన్, రూరల్ మండలాల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరిగా యి. పలు ఆలయాల్లోనూ, ఇళ్ళల్లో పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. మండలలోని అర్బన్ ప్రాంతా ల్లో పలుఇళ్ళల్లో వరలక్ష్మీ వ్రతం పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో మహిళలతో పాటు చిన్నారులు పాల్గొని పలువురికి వాయినాలు ఇచ్చారు. పలు గ్రామీణ ప్రాంతాల్లో సైతం వర లక్ష్మి వ్రతాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మాంగళ్య పూజలు, పసుపు, కుంకుమ వంటివి ఇచ్చిపుచ్చుకొన్నారు. అనంతరం భక్తులు దేవాలయాలకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెలలో శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం ఎంతో ప్రాధాన్యత సంతరించుకొందని పూజా రులు తెలిపారు. అష్టలక్ష్మిల్లో వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మి అని శ్రావణ శుక్రవారం రోజున ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా పూజిస్తారన్నారు.

సర్వ శుభప్రదం వరలక్ష్మీ వ్రతం

సంబేపల్లి ఆగస్టు 25, ప్రభాతవార్త

మండలంలోని సంబేపల్లె గ్రామంలోని శ్రీ దేవర రాయి నల్ల గంగమ్మ తల్లి ఆలయం శుక్రవా రం భక్తులతో సందడి వాతావర ణం నెలకొంది.శ్రావణ మాసం రెండో శుక్రవారం నాడు సామూ హిక వరలక్ష్మీ వ్రతాన్ని భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. నల్లగంగమ్మ తల్లి వరలక్ష్మీదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. వరలక్ష్మీ వ్రతంలో పెద్దఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు మాట్లాడుతూ సౌభాగ్యానికి, సకల భోగభాగ్యా లకు, అష్టైశ్వర్యాలకు,లక్ష్మీ కటాక్షం పొందటానికి ఉత్తమమైన వ్రతం వరలక్ష్మీ వ్రతమని తెలిపారు.కోరిన కోర్కెలు తీర్చేది, భవ్యమైనది, లక్ష్మీదేవి కరుణా కటాక్షాలతో తన భక్తులను, లోకాలను కాచేది వరలక్ష్మి వ్రత మన్నారు. వరలక్ష్మీదేవి సకల శుభాలను చేకూర్చాలని, ఆయురారోగ్య, అష్టైశ్వర్య, భోగ భాగ్యాలతో భక్తులందరూ తులతూగాలని ఆశీర్వదించారు.

ప్రత్యేక పూజలు చేసిన తహశీల్దార్

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లిని సంబేపల్లె తహసీల్దార్ మహేశ్వరి భాయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు,అమ్మవారి వస్త్రాలును తహశీల్దార్ కు అందించి దుస్సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్త మునగా మురళీ స్వామి, ఈఓ కొండారెడ్డి, వివి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, గడికోట చంద్రశేఖర్ రెడ్డి, గురిగింజకుంట అన్నారెడ్డి, కిన్నెర ఖగేంద్ర రాజు, మురుగేష్, మున్సిపల్ శ్రీరాములు పాల్గొన్నారు.

నేల తల్లికి వందనం

పీలేరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:

ఆజాదీక అమత మహోత్స వంలో భాగంగా నాభూమి- నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్య క్రమం ద్వారా మట్టిని వివిధ గ్రామాల నుంచి సేకరించి దేశ రాజధాని ఢిల్లీకి మట్టిని పంపడానికి మట్టి కళశాన్ని ఎన్‌వైకే ప్రతినిధి షైన్ సొసైటీ అధ్యక్షులు బాబ్‌జాన్‌కు అందజేసినట్లు ఎంపీడీఓ మురళీ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈమట్టి కలశాన్ని అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి తదుపరి ఢిల్లీలోని కర్తవ్య పథ్ అమత వాటిక స్తూపాన్ని నిర్మించడానికి పంపుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మురళీ మోహన్‌రెడ్డి, షైన్ సొసైటీ అధ్యక్షులు బాబ్‌జాన్, పంచాయతీ కార్యదర్శులు రామకష్ణ, అయ్యప్ప, సతీస్, సిబ్బంది వినోద్, శ్రీనివాసులు, మయూర్‌నాథ్ శర్మ సభ్యులు మంజుల, చిరంజీవి, మల్లి, రెడ్డి రామాచారి, మహేష్, బోదేషా పాల్గొన్నారు.

ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

పీలేరు, ఆగస్టు 25 ప్రభాతవార్త:

స్థానిక డిపో పరిధిలో శుక్ర వారం గ్యారేజీలో ఆదర్శ ఉద్యోగుల అభి నందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా డిపో మేనేజరు బండ్ల కుమార్ మాట్లాడుతూ జూలై -2023 నెలకు ఎక్స్ ప్రెస్ నందు అత్యధిక ఈపీకే సాధిం చిన కండెక్టర్ మహేంద్ర , పల్లెవెలుగులో అత్యధికంగా సాధించిన దామోదరంను అభినందించి క్యాష్ రివార్డు రూ.100లు అంద జేశారు. అత్యధిన ఇంధన పొదుపు డ్రైవర్ బీఆర్ఎస్ నాయక్‌కు రూ.500లు ప్రథమ బహుమతి, రాజేంద్ర ద్వితీయ బహుమతి రూ.300లు అందజేసి అభినందనలు తెలిపారు.

పీలేరు- చెన్నై సర్వీసును ఉదయం 6గంటలకు సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌ను డిపో మేనేజరు బండ్లకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ సుబ్బమ్మ, గ్యారేజీ ఇన్‌చార్జి హరినాథ్‌రెడ్డి, బీఎస్ఎం బాబునాయక్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు హనీఫ్ ,రెడ్డెప్ప , సత్య,గ్యారేజీ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పర్వదినంగా మొల్లమాంబ జయంతి

వైవీయూ ఆగస్టు 25, ప్రభాతవార్త

తెలుగు రామాయణ తొలి రచ యిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయం తి మార్చి 13వ తేది రాష్ట్ర ప్రభుత్వ పర్వదినంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రక టించి ఉత్తర్వులు ఇచ్చినట్లు రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహా కవయిత్రి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు వి ద్వాన్ డాక్టర్ గానుగపెంట హను మంత రావు పేర్కొన్నారు. ఇది మొల్ల సాహితీ పీఠం, కుమ్మర శాలివాహన సంఘం ఘనవిజయంగా భావి స్తున్నా మన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 13వ తేది రాష్ట్ర ప్రభుత్వ పండుగగా మొల్ల మాంబ జయంతిని వైభవంగా నిర్వహి స్తున్నట్లు జి.వొ నెం. జి- 1969-2023 తేది 14-8-2023 న పేర్కొన్నారని గానుగపెంట హనుమంతరావు తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి, మొల్లసాహితీ పీఠం ప్రతి నిధులు పెండ్లిమర్రి మల్లయ్య, గుమ్మళ్ళ శ్రీనివాసులు, విజయరాఘవరాజు, కలకంజేరి గణేష్, జి. వి. మనోజ్ కుమార్, ముడిపల్లి పార్వతి, స్వర్ణలత, సత్య వతి క్రృత జ్ఞతలు తెలియచేస్తూ హర్షం ప్రకటించారు. 2005 నుండి మొల్ల సాహితీపీఠం వివిధరకాలుగా చేసిన విజ్ఞప్తులను పరిశీలించి జి.వో ను విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలియ జేశారు. సాహితీపీఠం క్రృషి ఫలించి నందుకు మిఠా యిలు పంచిపెట్టారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతం

చిన్నమండెం ఆగస్టు 25, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల లో వరలక్ష్మీ వ్రతం పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం మహిళలు ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లురమ్మ, కన్యకా పరమేస్వరి అమ్మవారి ఆలయాల లో పూజలు ఘనంగా నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మ వారికి అభిషేకాలు చేసి రంగు రంగు ల పుష్పాలతో అందంగా అలంకరించి వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వ హిం చారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కుకొన్నారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రాసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతం

రామాపురం ఆగస్టు 25, ప్రభాతవార్త

మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం దేవాల యంలో శ్రావణమాసంలో భాగంగా వరలక్ష్మీ వ్రతం పూజలు ఘనంగా నిర్వ హించారు. పౌర్ణానికి ముందే వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. ఇందులో భాగంగా ఉదయం నుండి మండలం లోని దాదాపు అన్ని గ్రామాలలో మహిళలు ఉదయాన్నే వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించారు. ప్రధాన దేవాలయలైన కంబారాయినికొండ. రామా పురం హరిహరా లయం దేవాలయం. నీలకంఠరావుపేట. హాసనపురం గ్రామా లలో సామూహిక వరలక్ష్మీవ్రతం పూజలు జరుపుకున్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్

రామాపురం ఆగస్టు 25, ప్రభాతవార్త

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్న మయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. మండలం లోని నీలకంఠరావుపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు ప్రతిరోజు బాలికలకు మెనూ ప్రకారంగా భోజనాలు అందించాలన్నారు. అనంతరం హాస్టల్‌కు సంబంధిం చిన రిజిస్టర్లను. విద్యార్థులు హాజరు పట్టికలను పరిశీలించారు. స్టోర్ రూమును వంటగది లను పరిశీలించారు. విద్యార్థులు సక్రమంగా చదువుతున్నారా లేదని ఆయన విద్యార్థుల ద్వారా చదివించారు. బాలికలు ఇళ్లకు వెళ్లకుండా హాస్టల్లోనే ఉండా లన్నారు. 10వ తరగతి విద్యార్థులు రాత్రిపూట స్టడీ ఓవర్స్ చేయా లన్నారు. రాబోవు పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆయన బాలికలకు సూచించారు. విద్యార్థులను కొట్టకుండా వారిని మంచిగా చూసు కొని విద్యా భ్యాసాన్ని రాత్రి పూట కూడా వాళ్లకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని వార్డెన్ అనుపమకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించ కుంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. పాఠశాలలో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు 82 మంది బాలికలు ఉన్నారని ఆయన దృష్టికి అమే తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అను పమ. హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతం

దువ్వూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త



దువ్వూరుకు సమీపం లోని పాత దువ్వూరులో వెలసిన శ్రీకోదండ రామ స్వామి దేవాలయంలో మొద టి శ్రావణ శుక్రవారం సంద ర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కె.సు బ్బయ్య, పురోహితుల ఆధ్వ ర్యంలో వైభవంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆల యంలో శ్రీకోదండ రామ లక్ష్మణ విగ్రహాలకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ పూజారులు నరసింహశర్మ, శ్రీధర్‌శర్మ పాల్గొన్నారు.

అధిక ధరలు నియంత్రించాలి

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త

విద్యుత్తు ఛార్జీలు, అధిక ధర లకు, నిరుద్యోగుల సమస్యలపై శుక్ర వారం ఉదయం సీపీఎం కార్యాల యంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లా డుతూ కేంద్రంలో బీజేపీ అధికా రంలోకి వచ్చి 2వ సారి 4 సంవత్సరాలు దాటిపోయింది. అయితే నిరుద్యోగు లకు ఎక్కడా కూడా ఒక ఉద్యోగం, ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి నేడు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని పాలన సాగించాలని పెత్తందార్లకు, బడా కంపెనీలకు దోచిపెట్టడం మానుకోవాలని హితవు పలికారు. ఈ పోస్టరు విడుదల కార్యక్రమంలో సీపీఎం నాయకులు శేఖర్, లక్ష్మయ్య, పవన్, బాషా, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభించిన ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

వీరబల్లి ఆగస్టు 25, ప్రభాతవార్త

మండలంలోని గురప్ప గారి పల్లి పంచాయతీ తురకపల్లెలో ప్రజల దాహార్తి కోసం జేజేయం స్కీం ద్వారా సర్పంచ్ ఆధ్వర్యంలో వేయించిన నూతన బోర్ మోటార్ ను శుక్రవారం ఎంపీపీ గాలివీటి. రాజేంద్ర నాథ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగు నీటి సమస్య కోసం ఎంతవరకైనా ముందడుగు వేస్తామని మండలంలో ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రప్ప గారి పల్లి సర్పంచి విజయలక్ష్మి, కొండూరు సుబ్బరామరాజు, శ్రీరాములు రెడ్డి, తరిగొండ ఈశ్వరయ్య, కత్తర్ మస్తాన్, తారకేశ్వర్ రెడ్డి, నరసింహులు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

ప్రొద్దుటూరు ఆగస్టు 25, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇటీవల రాష్ట్ర అసెం బ్లీ బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్గా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ను నియమించిన సంగతి తెలి సిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం రాజధాని అమరావతిలోని అసెంబ్లీ భవనాలలోని కమిటీ హాల్ నెంబర్-1 నందు అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం అధికారులతోను కమిటీ సభ్యుల తో బీసీ సంక్షేమ కమిటీ మొదటి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీల ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పరిశీలించి నివే దిక తయారుచేసి ముఖ్యమంత్రికి సమర్పించడమే రాష్ట్ర అసెంబ్లీ బిసి సంక్షేమ కమిటీ ప్రధాన ఉద్దేశం అన్నారు తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బిసి సంక్షేమ కమిటీ చైర్మన్గా నియమిం చారని ఆయన ఆశయాల కలుగునంగా బీసీల అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమా నులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు బిసి ఉచిత్ న్యాయ సలహా కేంద్రం ప్రారంభం

ప్రొద్దుటూరు ఆగస్టు 25, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో 26వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు బీసీ ఉచిత న్యాయ సలహా కేంద్రంను ప్రారంభిస్తు న్నట్లు బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజ నేయు లు తన కార్యదర్శి జింకా మార్కండేయ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బిసి ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లా డుతూ బీసీ ప్రజలలో చాలామంది పేదవాళ్లు నిరక్షరాస్యులు ఉన్నారని, ఏదైనా సంద ర్భంలో సమస్యలు వచ్చినప్పుడు సరైన న్యాయ సలహా పొందలేక పోతు న్నార న్నారు. దీనివల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అందువల్ల బీసీ ప్రజల్లో జాగృతి కోసం ఒక ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తు న్నట్లు తెలియజేశారు. ఈనెల 26వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు గీతాశ్రమం వీధిలోని బీసీ ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ ఇన్కమ్ టాక్స్ అధికారి బి యాదగిరి ఐఆర్ఎస్, ఆత్మీయ అతిథిగా ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రెడ్డి మారుతి ప్రసాద్ పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ న్యాయ సలహా కేంద్రం లో సభ్యులుగా పాల్గొంటున్న తొమ్మిది మంది ప్రముఖ న్యాయవాదులకు ధన్య వాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సమాఖ్య కోశాధికారి మడకా సంట య్య, ఉపాధ్యక్షులు వేల్పుల భాస్కర్, కార్యదర్శులు భాస్కరరావు, కొత్త పల్లి శీను, గిద్దలూరు మల్లికార్జున పాల్గొన్నారు.

గౌతమి మహిళా కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాం

ప్రొద్దుటూరు ఆగస్టు 25, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండల పరిధి లోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ డిప్లామా కళాశాలలో డిప్లామా మొదటి సంవత్సరం విద్యార్థినులకు ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించా మని కళాశాల డిప్లమా ప్రిన్సిపల్ ప్రకాష్ రావు తెలిపారు. ఈ కార్య క్రమానికి రిసోర్స్ పర్సన్‌గా అభిషేక్ సింగంశెట్టి హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్యను ఆభ్యసించడం ద్వారా భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిగమించవచ్చని, ప్రాక్టికల్ నాలెడ్జ్‌ని సాంకేతిక విద్య ద్వారానే సాధించవచ్చని తెలియ చేస్తూ విద్యార్థినుల్లో మోటి వేషన్ స్కిల్స్ ను పెంపొందించారు. కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కో-డైరెక్టరు శైలూష, ఇంజనీ

మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన వాసవిమాత

వేంపల్లె, ఆగస్టు 24, ప్రభాతవార్త :

వేంపల్లెలో శ్రావణమాసం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ నేతృత్వంలో ఉదయాన్నే మూలవిరాట్ వాసవి మాతకు అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర ఆధ్వర్యంలో మహిళా మండలి సభ్యులు అమ్మవారికి 216 పట్టుచీరలతో మహాలక్ష్మి అలంకారం చేశారు. సాయంత్రం వాసవిమాత ఉత్సవ విగ్రహాన్ని ప్రాకారోత్సవం చేశారు. మహిళా మండలి అధ్యక్షురాలు బాగేశ్వరమ్మ మాట్లాడుతూ వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మిదేవిని కొలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, పచ్చిపులుసు ప్రవీణ, కాంభోజి నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

మొట్ట మొదటిసారిగా 108 చీరలతో అమ్మవారికి అలంకరణ

రైల్వేకోడూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ భుజంగేశ్వర దేవాలయం నందు ఆలయకమిటి ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, వారి కుమారులు, భక్తులు ఏర్పాటు చేసిన 108 చీరల అలంకరణకు భారీ ఎత్తున భక్తులు పాల్గొని వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తోట శివసాయి ఆదేశాల మేరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను అద్భుతంగా కమిటి ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు అమ్మవారి ఆశీర్వాదం, పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి భక్తులకు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు మండల పరిధిలో ఉన్న భక్తులు భారీగా పాల్గొన్నారు.

రాజంపేటలో ఘనంగా వరలక్ష్మీవ్రత వేడుకలు

రాజంపేట అర్బన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

సిరులొలికించే అమ్మవారు, జగజ్జనని, లోకపావని, వరలక్ష్మీవ్రత వేడుకలు శుక్రవారం రాజంపేటలో ఘనంగా జరిగాయి. వరలక్ష్మీవ్రతం పురస్కరించుకుని హిందువుల ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మీమాతకు ప్రత్యేక పూజల్లో భాగంగా వ్రతాలు చేశారు. స్థానిక అమ్మవారిశాలలో వరలక్ష్మీవ్రతం జరిగింది. ఆలయ అర్చకులు సుబ్బుస్వామి, నరసింహస్వాములు ఆర్యవైశ్య మహిళలచే వరలక్ష్మీవ్రతం చేయించారు. భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం వేడుకల్లో పాల్గొన్నారు. మరోవైపు ఆకేపాడు వడ్డిపల్లెలోని మహాలక్ష్మీ ఆలయంలో వరలక్ష్మీవ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు. రాజంపేట పట్టణంలోని చౌడేశ్వరిదేవి ఆలయం, సాధుకామాక్షమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

రైతులను ఆదుకోవాలి

– మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి

జమ్మలమడుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త:

జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి విలేకరఉల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చినుకు చుక్క లేని కారణంగా రైతులు అల్లాడుతున్నారని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జులై నెలలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం సంబంధించిన రూ.400 కోట్లు గ్రాంట్ నిధులు విడుదల చేస్తే ఒక రోజు వేతనం కూడా చెల్లించలేకపోయినా డ్వామా పీడీ మేము ఇప్పటికీ ఇప్పుడు డబ్బులు చెల్లిస్తున్నామని చెబుతుండం ఎంత వరకు నిజమని ప్రశ్నించారు. వర్షా భావ పరిస్థితుల వలన వంద పని దినాలను అదనంగా 50 రోజుల పని దినాలను పెంచి కూలీలకు పనులు కల్పింపచాలన్నారు. జేసీబీల ద్వారా కాకుండా కూలీలతో అయినా ఇసుక నింపి కొంత కూలీలకైనా పని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహారెడ్డి, హనుమంతు నాయక్, శ్రీనివాసులు రెడ్డి, రాజారెడ్డి, మల్లారెడ్డి, అలీ రామిరెడ్డి, శ్రీనివాసులు, చెన్నయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సాయం

– అండగా ఉంటామని ఎస్పీ భరోసా

కడప క్రైం, ఆగస్టు 25, ప్రభాతవార్త:

ఇటీవల అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. ఏఆర్ఎస్సై కె.రామ మోహన్ కుటుంబానికి జిల్లా ఎస్పీ రూ.2.25లక్షలు ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన సుదర్శన్‌రెడ్డి సతీమణి సువర్ణకు రూ.2.25లక్షలు అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులచే స్వచ్ఛ పక్వాడ

చిట్వేలి, ఆగస్టు 25 ప్రభాతవార్త

30 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కర్నల్ రాజ్‌కుమార్ తాప ఆదేశాల మేరకు చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి గ్రూపు కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో శుక్రవారం స్వచ్ఛ పక్వాడ నిర్వహించినట్లు తాను తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్‌సిసి, సామాజిక కార్యకలాపాల్లో భాగంగా హవల్దారులు సమయసింగ్, ప్రకాష్ ప్రమోద్ ఎన్‌సిసి విద్యార్థులతో కలిసి పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలో అవగాహన కల్పించామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై కూడా ప్రతిఒక్కరు అవగాహన కలిగి పరిశీలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులు ప్రబలకుండా ఆదర్శ ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ ఎన్‌సిసి క్రెడిట్‌లు పాల్గొన్నారు.

శివాలయంలో ఘనంగా వరలక్ష్మీవ్రతం

రాయచోటి, ఆగస్టు 25 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం చెక్ పోస్ట్ శివాలయంలో శుక్రవారం ఘనంగా వరలక్ష్మీ వ్రతం మహిళలు నిర్వహించారు పట్టణంలోని మహిళలు భారీగా ఉదయం నుంచి రాత్రి వరకు వరలక్ష్మీ వ్రతం పండుగను చేశారు ఆలయ పూజారి నటరాజస్వామి, ఆలయ ధర్మకర్త అరమాటి శివగంగ రెడ్డి భక్తులకు ఆలయానికి అన్ని సౌకర్యాలు కల్పించారు పూజారి భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు అలాగే శివ రామాలయం శిరిడి సాయిబాబా ఆలయం వెంకటేశ్వర ఆలయం ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు భారీగా పాల్గొని పూజలు నిర్వహించారు.

ఘనంగా వాడవాడల వరలక్ష్మివ్రతం పూజలు

లక్కిరెడ్డిపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త

వరలక్ష్మీ వ్రతం పర్వదినం పురస్కరించుకొని మండలంలోని వాడవాడలా శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు సర్వమంగళ రామలింగేశ్వర స్వామి శ్రీ వెంకటేశ్వర గుడిలో అమ్మవారి పూజలు ఘనంగా నిర్వహించారు ప్రతి ఇంటిలో నూ ఇల్లు అలంకరణ చేసుకొని తోరణాలతో నూతన వస్త్రాలు ధరించి కషాయాలు ఏర్పాటు చేసి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు ఐదు మంది పెళ్లి కానీ యువతలకు వస్త్రాలు సమర్పిస్తారు మండలంలో ప్రతి ఇంటిలోనూ వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించారు.

జ్ఞానానికి మూలం యోగ

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 25ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువ ఆచార్య చందులూరు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం యోగా తరగుతులకు సంబంధించి నవచేతన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగ ప్రాముఖ్యతను, ప్రాణాయామం, ధాన్యం గురించి క్షుణ్ణంగా వివరించి సాధాన చేయించారు. క్రమం తప్పకుండా ప్రతినిత్యం సాధన చేస్తే ఎంతో ఉపయోగం కలదని వివరించారు. విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో యోగా ప్రముఖ పాత్రను వహిస్తుందని, భౌతిక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో యోగా మించిన మార్గం ఇంకొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె. రామిరెడ్డి, అధ్యాపకులు టి. మహమ్మద్ రఫీ, ఎస్. రాజేశ్వరరావు, వి. వెంకటసుబ్బయ్య, 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

ముల్లా జానికి జామియా మసీదు పీఠాధిపతి ఘన సన్మానం

జమ్మలమడుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో శుక్రవారం మధ్యాహ్నం జుమ్మా నమాజు అనంతరం జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి మరియు గురువులు సయ్యద్ షా అసద్ పాషా ఖాద్రీల ఆధ్వర్యంలో మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మరియు కౌన్సిలర్ ముల్లా జానీని కాశ్మీర్ శాలువాతో, పూల దండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జామియా మసీదు పీఠాధిపతి మాట్లాడుతూ జమ్మలమడుగు మున్సిపాలిటీలోని ప్రముఖ ముస్లిం నాయకుడు మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్, ప్రస్తుత కౌన్సిలర్ ముల్లా నూర్జహాన్లు ఇటీవల గల్ఫ్ దేశంలోని పవిత్ర మక్కా మదీనా దేశాన్ని సందర్శించి ఉమ్రా యాత్ర పాటించారన్నారు. జమ్మలమడుగు ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు జామీయా మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన వైసీపీ సోషియల్ మీడియా కన్వీనరు

పులివెందుల, ఆగస్టు 24, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను శుక్రవారం కడప జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషియల్ మీడియా కన్వీనరు వివేక్ కలిశారు. తాడేపల్లెలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌ను వివేక్ కలిసి పూల బొకే అందించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ గెలుపే లక్ష్యంగా సోషియల్ మీడియా విభాగం పనిచేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కోరారు.

ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

రాయచోటి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా అంగళ్లు చిత్తూరు జిల్లా పుంగనూరు లో తెలుగుదేశం పార్టీ నేతలపై పెట్టిన కేసుల్లో వెంటనే బెయిల్ మంజూరు కావాలని శుక్రవారం రాయచోటి పట్టణం దివానా సాబ్ దర్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల సందర్శన నిమిత్తం ఈనెల నాలుగో తేదీ అంగళ్లు పుంగనూరు ప్రాంతాల్లో పర్యటన వచ్చినప్పుడు వైసిపి నాయకుల అల్లర్లు సృష్టించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులపై కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు పోలీసులు అక్రమ కేసులు పెట్టారని ముస్లిం సోదరులు ఆరోపించారు ఈ కేసుల్లో అందరికీ బెయిల్ మంజూరు కావాలని తాము ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు ముస్లిం సోదరులు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నేతలు మాజీ కోఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్ ఖలీల్ మస్తాన్ అనారస్ షరీఫ్ అబ్దుల్ రహీం సుహేల్ రాహుల్ అసద్ హుస్సేన్ మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యుడు మదన విష్ణువర్ధన్ రెడ్డి రాజు అనిల్ ఆనంద రెడ్డి ఉమేష్ యాదవ్ నాగార్జున రెడ్డి రవి శేఖర్ రెడ్డి శంకర్ రెడ్డి వెంకట్ రమణ సాయి రామంజి మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

రాముడు యువసేన ఆధ్వర్యంలో అన్నదానం:

రాయచోటి పట్టణం బండ్లపెంట లోని దివాన్ సాబ్ దర్గా వద్ద మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు అన్నదానం చేశారు తెలుగుదేశం పార్టీ నేతలకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని యువసేన ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

వైఎస్సార్సీపి జిల్లా కార్యదర్శిగా ఈగ యద్దారెడ్డి

ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి సత్కరించిన జిల్లా కార్యదర్శి యద్దరెడ్డి

బద్వేలు అర్బన్, ఆగష్టు25, ప్రభాతవార్త.

వైయస్సార్సీపీ జిల్లా కార్యదర్శిగా ఈగ యద్దారెడ్డి నియమితులయ్యారు, శుక్రవారం ప్రస్తుతం మున్సిపల్ కన్వీనర్ గా ఉన్నటువంటి ఈగ యద్దారెడ్డి ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు అనంతరం యద్దారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో తాను చేసిన సేవలను గుర్తించి వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శిగా తమను ఎన్నిక చేయడం ఎంతో సంతోషించిదగ్గ విషయం అన్నారు తాము పార్టీ నాయకులందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను కార్యకర్తలు దృష్టికి తీసుకుపోయి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు, తమకు జిల్లా కార్యదర్శిగా పదవి రావడానికి కృషిచేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ తో పాటు పలువురు నాయకులకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో పంగా చెన్న కృష్ణారెడ్డి కౌన్సిలర్ రామ్మోహన్, బండి చెన్నయ్య, పుత్త శ్రీరాములు, రామచంద్ర చెన్నయ్య, రవీంద్రనాథ్ రెడ్డి తోపాటు పలువు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

రాయచోటి, ఆగస్టు 25ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలో బీడీ కార్మికుల కు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లాప్రధాన కార్యదర్శిఎ రామాంజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శుక్రవారం స్థానిక రాయచోటి పట్టణంలో కొత్తపల్లి లోని జెండా మాను వీధి, రమీజా భాను వీధి లోని బీడీ కార్మికులతో సమవేశం ఏర్పాటుచేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నతర్వాత ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికుల కు వెయ్యి బీడీలు చుడితే కేవలం 200 నుండి 260 రూపాయలు ఇస్తున్నారని ప్రస్తుతం పెరిగిన ధరలతో పాటు ఇంటి పన్ను చెత్తపన్ను విద్యుత్ ఆర్టీసీ చార్జీలు వైద్య ఖర్చులు పెరగడంతో వారికి సరిపోదని కావున కేరళ మరియు ఇతర రాష్ట్రాల మాదిరి వెయ్యి బీడీలకు 500 రూ ఇచ్చి ఆదుకోవాలన్నారు. బీడీ కార్మికుల ఆసుపత్రుల లో వైద్యుల కొరత ఉందని ప్రభుత్వాల వైఫల్యం వలన డిస్పెన్సరీలు మూతపడేదశలో ఉన్నాయని ప్రభుత్వాలు మరిన్ని వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు.బీడీ కార్మికులు సుదీర్ఘంగా కూర్చొని బీడీలు చుట్టం వలన నడుంనొప్పి ఆస్తమా కిడ్నీ ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి .భాగ్య లక్ష్మి మాట్లాడుతూ బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్లు ఇచ్చి ఆదుకోవడంలో పాటు రాయచోటి ఆధునిక వసతులతో కూడిన బీడీ సిగార్ పరిశ్రమ ను ఏర్పాటుచేసి కనీసవేతనం 18 వేల వేతనం ఈయస్ ఐ ఫీయఫ్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు కదీరున్నీసా, ముబీనా , నసీమా, షఫి ముంతాజ్ ఫాయిదా, రఫీఉన్నీసా రేష్మా , పర్వీన్ ,షభానా లు పాల్గొన్నారు.

కొండను ఢీకొన్న ఐచర్ వాహనం

ఇద్దరు మృతి, పలువురికి గాయాలు

చిట్వేలి, ఆగస్టు 25 ప్రభాతవార్త

వివాహ కార్యక్రమానికి వంటను సమకూర్చేందుకై నెల్లూరు నుంచి 12 మందితో రైల్వేకోడూరుకు బయలుదేరిన వంట ఏజెన్సివారు రాపూరు ఘాట్‌రోడ్డులోని కొండను ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి 8 గంటలకు చోటు చేసుకొనన్నది, తీవ్రంగా గాయపడిన కామాక్షమ్మ, నాగమణిలను మిగిలిన క్షతగాత్రులను చిట్వేలి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలు మృతుల, క్షతగాత్రుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

అన్ని వయసుల వారిని అలరించే సౌత్ ఇండియా షాపింగ్ మాల్

ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసి ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి

హీరోయిన్ పూజ హెగ్డే సందడి

వైవీయూ, ఆగస్టు 25 ప్రభాతవార్త :

అన్ని వయసుల వారిని అలరించే విధంగా వస్త్ర ప్రపంచంలోనే సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్ సురేష్ సీర్ల వారి పార్ట్నర్స్ కడపలో పెట్టడం చాలా శుభ పరిణామం అని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునెడ్డిలు అన్నారు శుక్రవారం కడప నగరంలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌ను వారు ప్రారంభించారు అనంతరం వారు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 32వ బ్రాంచ్ కడప నగరంలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్ సురేష్ సీర్ల ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. అనంతరం కడప నగరంలోని పటేల్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ను ప్రముఖ సినీ హీరోయిన్ పూజ హెగ్డేతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా ప్రజలకు అత్యాధునిక నాణ్యమైన వందల కొద్ది మహిళల కు నచ్చే విధంగా అన్ని రకాల ఫ్యాన్సీ చీరలు, లెహంగాస్, చుడిదార్స్, లెగ్గిన్స్, జేగ్గిన్స్, కిడ్స్ వేర్ మెన్స్ వేర్ లలో వందల కొద్దీ కలెక్షన్లతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు అన్ని శుభకార్యములకు అవసరమయ్యే పోచంపల్లి, మంగళగిరి, కంచి ధర్మవరం ఉప్పాడ సొంతమగ్గలపై తయారు చేసిన పట్టు చీరల కలెక్షన్ ఒక సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌కే సొంతం అని అన్నారు. జిల్లా ప్రజలు ఒకసారి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సందర్శించి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్ కుమార్ ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ డైరెక్టర్ పాక సురేష్, వైసిపి నాయకులు, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్లు, సిబ్బంది, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా వెల్లాలలో సమూహిక వరలక్ష్మీవ్రతం

రాజుపాళెం, ఆగష్టు25, ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో ఆలయ ధర్మకర్త మండలి మాజీ చేర్మేన్ కానాల విజయలక్ష్మీ ఆద్వర్యంలో వేదపండితులు శుక్రవారం సమూహిక వరలక్ష్మీవ్రతం వైభవంగా నిర్వహించారు.పండితులు వరలక్ష్మీవ్రతం మహత్యంను భక్తులకు వివరించారు.సంజీవరాయస్వామి కళ్యాణమంటపంలో సంస్కృతి సాంప్రదాయ విధానంతో ముస్తాబైన పీఠకంపై ప్రత్యేక అలంకరణతో శ్రీలక్ష్మీ దేవి భక్తులకు దర్శనమిచ్చినది.వ్రతంనకు హాజరైన మహిళాభక్తులకు తీర్థప్రసాదాలు, గాజులు,పూలు, పసుపు, కుంకుమ ఒకజాకెట్‌తో పాటు వ్రతం కంకణాలు కూడా అందజేశారు,ఈసమూహిక వ్రతంలో లక్ష్మీదేవి వ్రతంను సౌభాగ్యం, మంగళకరంగా మత్తెదువలు ఎంతో పవిత్రంగా భావిస్తారు కావున పండితులు నిర్వహించే పూజలు,వ్రతవిధానంను ఆసక్తికరంగా భక్తితో తిలకించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.వరలక్ష్మీవ్రతం పర్వదినం సందర్భంగా ఆలయాలన్నీభక్తులతో కిటకిటలాడాయి. శ్రీసంజీవరాయస్వామి, శ్రీచెన్నకేశవ స్వామి, శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయాలలో ప్రత్యేక అలంకరణలతో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బలరామిరెడ్డి,సీనియర్‌అసిస్టంట్ రామ్మోహన్,తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన కులాల దైవం బి.పి. మండల్



బద్వేలు అర్బన్, ఆగష్టు25, ప్రభాతవార్త.

స్థానిక నెల్లూరు రోడ్ యందు శ్రీకృష్ణమఉదిరము ప్రాంగణములో మండల్ కమీషన్ చైర్మెన్ , బీహార్ మాజీముఖ్యమంత్రి బి.పి మండల్ యాదవ్ గారి 105 వజయంతిని మండల్ ఆశయసాధన సమితి కన్వీనర్ కావేటి. రమేష్ యాదవ్ ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ సందర్భముగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ మండల్ కమీషన్ నివేధికలోని అంశాలను అన్నింటినీ అమలు చేయాలని, అదేవిధంగా బి.పి మండల్ గారి జన్మదినమును జాతీయ సెలవుదినము గా లేక సెలబ్రేటెడ్ హాలిడేగా ప్రకటించాలని, దేశవ్యాప్తంగా బిసి కులగణన జరిపి బిసిలు అవకాశాలను అందిపుచ్చుకుని విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధి చెందేలా ప్రభుత్వము తోడ్పడాలని. రాష్ట్ర ప్రభుత్వము బి.సిల రిజర్వేషన్లను తుంగలో త్రొక్కి వైద్యవిద్య లోఎంబిబిఎస్ సీట్లు అంగడి సరుకులా చేస్తూ 107,108 జి.వోలు ఇచ్చిందని ఆ జివోలను రద్దుచేయాలన్నారు. జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర ప్రచారకార్యధర్శి గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ నియోజక వర్గంలో బిసి భవన్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యాదవఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, కృష్ణాలయ అధ్యక్షుడు చిట్టిబోయిన చెన్నయ్య, ట్రెజరర్ గోగుల.ప్రసాద్ యాదవ్, ఆవాజ్ రాష్ట్ర సబ్యుడు అన్వర్భాష, ఆలంగీర్ భాష, రామనబోయిన శ్రీనివాసులుయాదవ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమణయ్య యాదవ్, హనుమంతురాజు, నాగసుబ్బయ్య, శ్రీనివాసులు, దూళ్ళ రమేష్, దూళ్ళ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కుక్కరాజుపల్లె బావిలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

తంబళ్లపల్లె, ఆగస్టు 25, ప్రభాతవార్త:

గుర్తు తెలియని వ్యక్తి బావిలో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం తంబళ్లపల్లె మండలంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కుక్కరాజుపల్లి సమీపంలో ఓ వ్యవసాయ బావిలో ఓ వ్యక్తి మృత దేహం తేలియాడుతుండగా గొర్రెల కాపరులు గుర్తించి తంబళ్లపల్లె పోలీసులకు సమాచారం అందించారు. తంబళ్లపల్లె హెడ్ కానిస్టేబుల్ రవి సంఘటనా స్థలానికి చేరుకొని వీఆర్ఓ శ్రీనివాసులు సహకారంతో బావిలోని మృతదేహాన్ని బయటకు తీయించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. స్థానికుల వివరాల మేరకు కలకడ మండలం నడిమిచర్లకు చెందిన రాఘవేంద్రాచారి(52)గా చెబుతున్నారు. ఈయనకు ఉద్యోగం పోవడంతో మతిస్థిమితం లేక తిరుగుతున్నట్లు